NARAYANA
SPECIALITY HOSPITAL



# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 05 / డిసెంబర్ - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

HAPPY New Year 2020

పాఠక మహాశయులకు, రాష్ట్ర ప్రజలకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు...



# వైద్య సేవల కోసం వేచి ఉండాల్సిన పనిలేదు

## నారాయణలో సమర్థత, నైపుణ్యం కలిగిన వైద్యబృందం సారథ్యంలో "సరికొత్త సేవలు"

**గత రెండు దశాబ్దాలుగా మెరుగైన వైద్య సేవలు అందించుటలో ప్రత్యేకత చాటుకున్న నారాయణ హాస్పిటల్, నెల్లూరు జిల్లాతోపాటు పరిసర ప్రాంత జిల్లావాసులకు ఆధునిక వైద్యసేవలు అందించుటలో అందెవేసిన చెయ్యిగా పేరుగాంచింది. మెట్రోపాలిటన్ నగరాలకు ధీటైన వైద్య సేవలందిస్తూ 26కు పైగా స్పెషాలిటీ సేవలు, 200 పడకలు పైగా కలిగిన అత్యవసర విభాగము, 1580 పడకలు, అధునాతన యంత్రపరికరములు, ప్రత్యేక శిక్షణ కలిగిన పారామెడికల్ సిబ్బంది నేతృత్వంలో ఎన్నో లక్షల కుటుంబాలలో ఆరోగ్య వెలుతురులు నింపింది నారాయణ హాస్పిటల్.**

సమర్థవంతమైన ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న "నారాయణ" ఇప్పుడు వైద్య సేవలు పొందేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, నాణ్యత ప్రమాణాలు కలిగిన వైద్య సేవలను వేగవంతంగా అందించే విధంగా చక్కటి ప్రణాళికలతో ముందుకొచ్చింది. నేటి ఆధునిక సమాజంలో 70% ప్రజానీకానికి ఆరోగ్య విషయంలో చక్కటి అవగాహన ఉంది. ఆ అవగాహనతో ముందస్తు వైద్యపరీక్షలు గానీ, లేదా సమస్యను బట్టి వైద్యులను సంప్రదించాలంటే వారివారి వృత్తి రీత్యా, సమయాభావం వలన వీలు కలగడం లేదు. ఈ సమస్యను పరిష్కరించి సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వైద్య బృందాన్ని ఎంపిక చేసి, అందుకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు, ఫార్మశీ, సంప్రదింపులకు పేషంట్ రిలేటివ్ ఎగ్జిక్యూటివ్‌ల పర్యవేక్షణలో వేగవంతమైన వైద్య సేవలు 2020 జనవరి 1 నుండి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ వైద్య సేవలన్నీ సూపర్ స్పెషాలిటీ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ నందు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. డాక్టర్ గారి అపాయింట్ మెంట్ మొదలు, వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలన్నీ నిర్ణీత సమయంలోనే పూర్తయ్యే విధంగా ఆధునీకరించబడిన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందిస్తూ, మీ విలువైన సమయాన్ని వృధా కాకుండా చూస్తారు. అంతేకాకుండా వాలెట్ పార్కింగ్ కూడా అందుబాటులో ఉంటుంది. ఒక్కో స్పెషాలిటీ నుండి ఒక్కో వైద్యుడు అన్ని పనిదినాలలో అందుబాటులో ఉంటారు. కార్డియాలజి మొదలు సైకియాట్రి వరకు అన్ని స్పెషాలిటీ సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. ఈ వైద్యసేవలకోసం **9640100555** అనే నెంబర్ ద్వారా సంప్రదించి వైద్యుల వివరాలు, వైద్యసేవల సదుపాయముల గురించి తెలుసుకోవచ్చు.

**హీలింగ్ హ్యాండ్స్ - కేరింగ్ హార్ట్స్** అనే నినాదంతో అత్యున్నత ప్రమాణాలతోపాటు వేగవంతమైన వైద్య సేవలు ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

## ఈ వైద్య నిపుణుల సారథ్యంలోనే సరికొత్త వైద్య సేవలు...

మిగతా 2వ పేజీలో...



**డా॥ ఎన్. మల్లికార్జున రెడ్డి**
యూరాలజిస్ట్

ఉమ్మడి రాష్ట్రాలలో ప్రముఖ యూరాలజిస్ట్‌గా, పిడియాట్రిక్ యూరాలజిస్ట్‌గా తనకంటూ ఒక ఉన్నత స్థానాన్ని గౌరవాన్ని పెంచుకున్న డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి గారు హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజ్ నందు ఎం.సి.హెచ్ (Genito Urinary Surgery) 1999 లో పూర్తిచేసి ప్రముఖ యూరాలజిస్ట్‌గా హైదరాబాద్, మధురై వంటి నగరాలలోని ప్రముఖ హాస్పిటల్స్ నందు విశేషానుభవం గడించి, ప్రస్తుతం నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. 20 సం॥ల అనుభవంతో Keyhole for Kidneys & బ్లాడర్, పిడియాట్రిక్ యూరాలజి, లేజర్ సర్జరీలు చేయడం వీరి ప్రత్యేకత. అలాగే ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకి యూరాలజీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నారు. మరియు చిన్నపిల్లల కిడ్నీ సమస్యలు, లేజర్ విధానం, మూత్రకోశ క్యాన్సర్లు, ల్యాప్రోస్కోపిక్ వంటి వ్యాధులపై యూరాలజిస్ట్‌లకు శిక్షణ ఇచ్చేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తారు.



**డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్**
న్యూరాలజిస్ట్

ప్రముఖ న్యూరాలజిస్ట్‌గా, తనకంటూ ప్రత్యేక గుర్తింపు మరియు పేషెంట్‌ను ఆకట్టుకునే విభిన్న శైలి కలిగిన డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ గారు తిరుపతి లోని స్విమ్స్ నందు డి.ఎమ్ (న్యూరాలజి) 2006 లో పూర్తి చేసి ప్రముఖ న్యూరాలజిస్ట్ గా తిరుపతి, హైదరాబాద్ వంటి నగరాల లోని ప్రముఖ హాస్పిటల్స్ నందు ప్రత్యేక అనుభవము గడించి, ప్రస్తుతము నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా గత 10 సంవత్స రములుగా సేవలందిస్తున్నారు. ఈ విశేష సేవలకు గాను 13కు పైగా అవార్డులను అందుకున్నారు. 2019వ సంవత్సరంలో కూడా 'ది ఎకనామిక్స్ టైమ్స్' వారిచే ప్రతిష్టాత్మక ఇన్‌స్పైరింగ్ న్యూరాలజిస్ట్ అవార్డును సొంతం చేసుకుని తన ప్రత్యేకతను చాటుకున్నారు. మెదడు నరముల సమస్యలతోపాటు బ్రెయిన్ స్ట్రోక్, చిన్న పిల్లల్లో నరాల సంబంధిత వ్యాధులు, బొటాక్స్‌థెరపి వంటి ప్రత్యేక చికిత్సలలో నిష్ణాతులు.

2వ పేజీలో... ఈ వైద్య నిపుణుల సారథ్యం లోనే సరికొత్త వైద్య సేవలు
3వ పేజీలో... డయేరియా, డయాబెటిస్
4వ పేజీలో... అప్రమత్తతే దీనికి పరిష్కారం
5వ పేజీలో... శస్త్రవిజయం ప్రశ్నా - సమాధానం
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

మొదటి పేజి తరువాయి

# ఈ వైద్య నిపుణుల సారధ్యంలోనే సరికొత్త వైద్య సేవలు...



డా॥ జి. విద్యాసాగర్
ఎండోస్కోపిక్ న్యూరోసర్జన్

ప్రముఖ ఎండోస్కోపీ న్యూరోసర్జన్‌గా విశేష అనుభవం గడించి అంకితభావంతోపాటూ ఆత్మీయ వైద్యసేవలందిస్తారనే పేరుగడించిన డా॥ జి. విద్యాసాగర్ గారు హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజ్ నందు ఎం.సి.హెచ్ (న్యూరోసర్జరీ) 2006లో పూర్తి చేసి ప్రముఖ న్యూరోసర్జన్ గా మణిపాల్, విజయవాడ నగరాలలోని ప్రముఖ హాస్పిటల్స్ నందు ప్రత్యేక అనుభవం గడించి, ప్రస్తుతం నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. డా॥ ఎన్టీఆర్ యూనివర్శిటి వారిచే బంగారు పతక బహుకరణ (బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్), కార్ల్-స్టార్జ్ (జర్మనీ) ఫెలో ఇన్ న్యూరో ఎండోస్కోపి, వంటి ప్రతిష్టాత్మక అవార్డులను సాధించారు. మినిమల్లీ ఇన్‌వేసివ్ స్పైన్ సర్జరీ మరియు బ్రెయిన్ సర్జరీలో నిష్ణాతులు, 2 సెం.మీ కోతతో వెన్నుపూస మరియు మెదడు ఆపరేషన్లను చేయడం మరో ప్రత్యేకత ఇందువలన తక్కువ నొప్పి, ఇన్‌ఫెక్షన్ తక్కువగాను ఉంటుంది.



డా॥ కె. ప్రవీణ్ కుమార్
నెఫ్రాలజిస్ట్

కిడ్నీ సమస్య అనగానే ముందుగా గుర్తొచే పేరు, వైద్య సేవలందించడంలో ప్రత్యేక శైలి కలిగిన డా॥ కె. ప్రవీణ్ కుమార్ గారు చెన్నైలోని శ్రీరామచంద్రా మెడికల్ కాలేజి & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నందు డి.మ్ (నెఫ్రాలజి) 2003 లో పూర్తి చేసి, మంగుళూరు, చెన్నై వంటి నగరాలలోని ప్రముఖ హాస్పిటల్స్ నందు విశేషానుభవం గడించి, గత 15 సం॥లుగా నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగంలో సేవలందిస్తున్నారు. ఈవిశేష సేవలకు గాను 2016వ సం॥లో అంతర్జాతీయ హెల్త్‌కేర్ సమెట్‌వారు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ నెఫ్రాలజిస్ట్ అవార్డును, 2019లో అమెరికన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం నారాయణ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. అన్ని రకాల కిడ్నీ సమస్యలకు చికిత్స అందించడంతోపాటు, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్‌గా 100 పైగా కిడ్నీ మార్పిడీల చికిత్సలు విజయవంతం చేశారు.



డా॥ కె. వెంకట శివకృష్ణ
ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్

అతి తక్కువ కాలంలో డైనమిక్ కార్డియాలజిస్ట్‌గా అందరికి చేరువైన డా॥ కె. వెంకట శివ కృష్ణ గారు హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు డి.ఎమ్ (కార్డియాలజి) 2016 లో పూర్తిచేసి, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డు పొంది, ప్రముఖ కార్డియాలజిస్ట్‌గా హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్స్ నందు ప్రత్యేక అనుభవం గడించి, ప్రస్తుతం సీనియర్ కన్సల్టెంట్‌గా నారాయణ హాస్పిటల్ కార్డియాలజి విభాగంలో సేవలందిస్తున్నారు. అన్ని రకాల గుండె సమస్యలకు కరొనరీ ఇంటర్‌వెన్షన్స్ ప్రైమరీ యాంజియోప్లాస్టీస్, రెగ్యులర్ PTCAs, పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్స్, డివైస్ క్లోసర్స్, రీనల్ యాంజియోప్లాస్టీస్ మరియు ఎండోవాస్కులర్ ఇంటర్‌వెన్షన్స్ (యాంజియోప్లాస్టీస్, ఆరోటిక్, లోయర్ లింబ్ & అప్పర్ లింబ్ ఇంటర్‌వెన్షన్స్, IVC ఫిల్టర్ ఇంప్లాంటేషన్స్ అలాగే క్లినికల్ కార్డియాలజి, కార్డియాక్ ఇమేజింగ్, చిన్నపిల్లల ఎకోకార్డియోగ్రఫీ మరియు కార్డియాక్ కేథటరైజేషన్ లో నిష్ణాతులు.



గత రెండు దశాబ్దాలుగా అత్యున్నత సేవలను ఆధునిక పద్ధతులలో అందిస్తూ వైద్య రంగంలో గొప్ప వ్యవస్థగా తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని చేరుకుంది నారాయణ హాస్పిటల్. నేటి స్పీడు యుగంలో వైద్య సేవలు కూడా అదే స్థాయిలో అందించాలని మా చైర్మన్ గారి అభీష్ఠం మేరకు నేను అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజు రవీంద్రన్, ఎ.జి.యం. భాస్కర్ రెడ్డిల ఆలోచన, కృషి ఫలితంగా రూపుదిద్దుకున్నదే సరికొత్త సేవలు, ఈ విభాగంలో నిర్ణీత సమయంలోనే సేవలు పొందవచ్చు. జనవరి 1 నుండి ప్రారంభమైన ఈ సేవలకు ఎంతో స్పందన వచ్చింది. ఇది మాకు చాలా సౌకర్యంగా ఉందని సేవలందుకున్న పలువురు మాదృష్టికి తీసుకు రావడం మా కృషికి దక్కిన ఫలితంగానే భావిస్తున్నాం...

డా॥ ఎస్. సతీష్ కుమార్, ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్



పరిశోధనాత్మకంగా ముందుకు వెళుతున్నాం కనుకనే వైద్య రంగంలో నారాయణ హాస్పిటల్ అన్నింటా ముందుంది. వైద్య సేవల పరంగా మేము అవలంబించే విధానాలు కొత్తగా వుంటాయి. టెక్నాలజీ పరంగా మా యాజమాన్యం ఎక్కడా రాజీ పడకుండా అవసరానికి మించే ఆధునిక పరికరాలను ఏర్పాటు చేస్తుంది. కాబట్టే శారీరక సమస్య ఏదైనా దాన్ని నియంత్రించేలా... ఆరోగ్య సంరక్షణ కల్పించేలా సేవలు అంధిస్తున్నాం. ఈ నేపధ్యంలోనే గత 10 రోజుల క్రితం సూపర్ స్పెషాలిటీ గ్రౌండ్ ఫ్లోర్ నందు ప్రారంభమైన ఈ విభాగంలో అన్ని వ్యాధులకు సంబంధిత స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో వుంటారు. వైద్య పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు, ఫార్మశీ మొత్తం అక్కడే అందుబాటులో వుంటాయి. ఇంకా వాలెట్ పార్కింగ్ కూడా అందుబాటులో వుంటుంది. ఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకొని మీ సమయాన్ని సద్వినియోగ పరచుకోండి. సౌకర్యవంతమైన సేవలు పొందండి.

డా॥ బిజు రవీంద్రన్, అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్



డా॥ ఎం.జి. శ్రీనివాస్
మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్

ఉదరకోశ వ్యాధులు, ఆధునిక వైద్యసేవలు అందించడంలో విశిష్టులు డా॥ ఎం.జి. శ్రీనివాస్ గారు ముంబాయిలోని లోకమాన్య తిలక్ మెమోరియల్ హాస్పిటల్ నందు డి.ఎమ్ (మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి) 2009లో పూర్తి చేసి ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌గా ముంబయి, బెంగుళూరు వంటి మహా నగరాలలోని ప్రముఖ హాస్పిటల్స్ నందు విశేషానుభవం గడించి ప్రస్తుతము నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. 10 సంవత్సరాల అనుభవంతో గ్యాస్ట్రో ఎంటరాలజి, హెపటాలజి, ఇంటర్‌వెన్షనల్ ఎండోస్కోపిస్ట్ గా అధునాతన ఎండోస్కోపి పద్ధతులైన ERCP, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్, ఎండోస్కోపిక్ మ్యూకోసల్ రిసక్షన్ (EMR) ఎండోస్కోపిక్ సబ్‌మ్యూకోసల్ డిసెక్షన్ (ESD), ఎండోస్కోపిక్ పాంక్రియాటిక్ సిస్ట్/కలెక్షన్ డ్రైనేజ్ మరియు ఊబకాయుల కొరకు ఎండోస్కోపిక్ బెరియాట్రిక్ పద్ధతులు (కోత లేకుండా) చేస్తున్నారు.



డా॥ టి. సునంద,
ఎండోక్రైనాలజిస్ట్

థైరాయిడ్, షుగర్, హార్మోన్ల సంబంధిత వ్యాధుల బారిన పడినవారికి... నేర్పు, ఓర్పుతో వైద్యసేవలందిస్తూ మహిళా ఎండోక్రైనాలజిస్ట్ గా గుర్తింపు పొందిన డా॥ టి. సునంద గారు డి.ఎమ్ (ఎండోక్రైనాలజి) 2016 లో పూర్తి చేసి గత 3 సంవత్సరముల నుంచి నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా పి.సి.ఓ.డి, డయాబెటిక్, థైరాయిడ్, హార్మోన్ల హెచ్చుతగ్గుల సమస్యలు, అవాంఛిత రోమాలు, ఊబకాయం, చిన్న పిల్లల్లో ఎదుగుదల సమస్య, స్త్రీలలో నెలసరి సమస్య, మెనోపాజ్ సమస్యలతో బాధపడే అనేక మంది రోగులకు సేవలందిస్తున్నారు.



డా॥ బి.ఎల్.ఎస్. కుమార్ బాబు
కీళ్ళు, ఎముకల వ్యాధుల విభాగం

ఆర్థోపెడిక్స్ విభాగంపై పరిపూర్ణ అవగాహన వైద్యసేవలందించడంలో విశేష ప్రతిభ కలిగిన డాక్టర్ బి.ఎల్.ఎస్. కుమార్ బాబు గారు 2005 సం॥లో కర్నూలు మెడికల్ కళాశాలనందు ఆర్థోపెడిక్స్‌లో పట్టా అందుకున్నారు. గత 15 సం॥గా నారాయణ హాస్పిటల్ లోని ఆర్థోపెడిక్స్ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. వీరు వెన్నుపూస, కీళ్ళమార్పిడి వంటి అధునాతన శస్త్రచికిత్సలందించడంలో నిష్ణాతులు.



డా॥ వి.వి శేషమ్మ
సైకియాట్రిస్ట్

మానసిక స్థితి అంచనావేయడంలో రోగులను మానసికంగా బలోపేతం చేయడంలో ప్రతిభ గల డా॥ వి.వి. శేషమ్మ గారు తిరుపతి శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి నందు ఎమ్.డి (సైకియాట్రి) 2000 లో పూర్తిచేసి, గత 19 సంవత్సరములుగా తిరుపతి, నెల్లూరు నగరాలలోని ప్రముఖ హాస్పిటల్స్ నందు విశేషానుభవం గడించి, ప్రస్తుతం నారాయణ హాస్పిటల్‌లోని సెకియాట్రి విభాగంలో సీనియుకర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. అన్ని రకాల మానసిక వ్యాధులు, సూసైడ్ ప్రివెన్షన్ చికిత్సలలో నిష్ణాతులు.



డా॥ ఎం. రాజేష్
జనరల్ ఫిజీషియన్

గత 16 సం॥గా జిల్లా వాసుల మనస్సులలో మమేకమై జనరల్ ఫిజీషియన్‌గా తనదైన ముద్రవేసుకున్న డా॥ ఎం. రాజేష్ గారు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి నందు ఎం.డి (జనరల్ మెడిసిన్) 2003 లో పూర్తిచేసి గత 16 సంవత్సరములుగా నారాయణ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలంది స్తున్నారు. షుగరు, బీపి, థైరాయిడ్, అన్ని రకాల జ్వరాలు, తలనొప్పి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి వైద్య సేవలు అందిస్తున్నారు.



డా॥ కె. మహీధర్ రెడ్డి
జనరల్ సర్జన్

సాధారణ లాప్రోస్కోపి శస్త్రచికిత్సలకు మేటిగా పేరుగాంచిన డా॥ కె. మహిధర్ రెడ్డి గారు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి నందు ఎమ్.ఎస్ (జనరల్ సర్జరీ) 2007 లో పూర్తి చేసి గత 10 సం॥గా విశేషానుభవం గడించి, ప్రస్తుతం నారాయణ హాస్పిటల్‌లోని జనరల్ సర్జరీ విభాగంలో సీనియర్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తు న్నారు. ఫిస్టులా, యానల్ ఫిషర్, అపెండిక్స్, హెర్నియా వంటి సమస్యల చికిత్సలలో నిష్ణాతులు. ల్యాప్రోస్కోపి సర్జరీలు, క్యాన్సర్ పుండ్లకు సైతం శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.



# కడుపులో గుడ గుడ
# మాటి మాటికి వాష్ రూంలోకి

**కలుషితమైన ఆహార పదార్థాలు భుజించడం వల్లగానీ, ఆహారపదార్థాల అలర్జీ వల్ల గానీ, అతిసార, కలరా, షిగెల్లోసిస్, యెల్లోఫీవర్ లాంటి జబ్బుల్లోనూ వాంతులు, విరేచనాలు వస్తుంటాయి. వాంతులు, విరేచనాలతో**




**శరీరంలోని నీరు, లవణాలు నష్టపోవడంతో డీహైడ్రేషన్ ఏర్పడుతుంది. కలుషిత ఆహారం వల్ల కలిగే దుష్పరిణామాలతో వాంతులు, విరేచనాలు లేదా రెండూ సంభవించ వచ్చు. కడుపునొప్పి కూడా రావచ్చు. వాంతులు, విరేచనాలు అవుతుంటే శరీరంలోని ఖనిజలవణాలు కోల్పోకుండా జాగ్రత్తపడాలి.**

### కారణాలు :

విరేచనాలు ఎంత సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్యో కొన్నిసార్లు అంత క్లిష్టంగా కూడా పరిణమిస్తుంది. ముఖ్యంగా దీర్ఘకాలికంగా విరేచనాలు వేధిస్తున్నప్పుడు శాశ్వత పరిష్కారం మీద దృష్టి పెట్టాలి. మలవిసర్జన ఎక్కువసార్లు అవుతున్నా, మలం పలచబడినా (అవి పెద్ద విరేచనాలు కావచ్చు, చిన్నవీ కావచ్చు) విరేచనాలు అవుతున్నాయని వ్యవహరిస్తాం. కొన్ని సందర్భాల్లో విరేచనాలు, వాంతులు కూడా కలిసి అవుతుంటాయి. పేగుల్లో పోషక పదార్థాలు, లవణాలు జీర్ణం కాకపోయినా లేక లవణాలు, నీరు పేగులలోకి అధికంగా వచ్చి చేరినా విరేచనాలు అవుతుంటాయి. సాధారణంగా విరేచనాలను పెద్ద విరేచనాలు, చిన్న విరేచనాలు అని రెండు తరగతులుగా వర్గీకరించవచ్చు. పెద్ద విరేచనాలు చాలా వరకూ నీళ్ల విరేచనాల రూపంలోనే ఉంటాయి. ఇవి పెద్ద పేగులోకి ద్రవపదార్థాలు ఎక్కువగా వచ్చి చేరిపోవడం మూలంగా వస్తుంటాయి. ఇక చిన్న విరేచనాలు పేగుల గోడల మీద పుండ్లు వంటివి పడటం మూలంగా అవుతుంటాయి. వీటిలో చీము, రక్తం లాంటివి కనిపిస్తుంటాయి.

పెద్ద విరేచనాలను 'అస్మాటిక్ డయేరియా' అని వ్యవహరిస్తుంటారు. ఇవి చాలా వరకు తరుణ (అక్యూట్) వ్యాధులై ఉంటాయి. వీటికి ప్రధానంగా కలుషిత ఆహారం, కలుషిత నీరు వంటి బాహ్య అంశాలే కారణమవుతుంటాయి. చిన్న విరేచనాలు చాలా వరకూ పేగుల్లో వ్యాధుల మూలంగా సంప్రాప్తిస్తుంటాయి. క్రోన్స్ వ్యాధి, అల్సరేటివ్ కోలైటిస్, అమీబియాసిస్... వంటివి ఈ కోవకు చెందినవే. ఈ రోగులకు ఆసనంలో నొప్పి, బట్టలకు మలం మరకలు అంటటం, రాత్రిళ్లు మలవిసర్జనకు లేవాల్సి వస్తుండటం కూడా జరగొచ్చు. ఈ తరహా వ్యాధులను దీర్ఘకాలవ్యాధులుగా పరిగణిస్తారు.




ఇలా అంతర్గత కారణాల మూలంగా సంభవించే వ్యాధులను దీర్ఘవ్యాధులుగా గుర్తిస్తుంది వైద్య విధానం. ఈ రోగులలో రోగ లక్షణాలేకాక రోగి లక్షణాలకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. రోగి లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటేనే ఈ వ్యాధులను పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతుంది.

### డీహైడ్రేషన్ లక్షణాలు :

విపరీతమైన దాహం, నోరు ఎండిపోవడం, చర్మం పొడిబారడం, కళ్లు గుంతలు పడడం, మూత్ర విసర్జన తక్కువ కావడం, అలసట, తలనొప్పి, తలతిరగడం, కంటిచూపు మందగించడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి వేగంగా తీసుకోవడం, కండరాలు పట్టేయడం కనిపిస్తాయి. కొన్నిసార్లు మృత్యువాత పడే అవకాశాలు కూడా ఉంటాయి.

వాంతులు విరేచనాలు అవుతున్నపుడు మన జీర్ణమండలము సరియైన రీతిలో పనిచేసే పరిస్థితిలో ఉండదు. కావున దానికి విశ్రాంతి అవసరము. విరోచనాలు + వాంతులు అవుతున్న రోగికి ... డీహైడ్రేషన్ తీవ్రతను బట్టి మూడు రకాలుగా విభజించారు. 1. తక్కువ తీవ్రత (mild), 2. ఒక మోస్తరు తీవ్రత (moderate), 3. ఎక్కువ తీవ్రత (severe) గలవిగా చెప్పబడినవి. సీవియర్ టైప్‌లో 24 గంటలు నోటి ద్వారా ఏమి ఇవ్వకూడదు. IV Salines, IV antibiotics, IV vitamins ఇవ్వాలి. ఈ విషయములో డాక్టరు తప్పనిసరి.

మోడరేట్ టైప్‌లో కొంతవరకూ ఐ.వి ఫ్లూయిడ్స్ ఇస్తూ నోటి ద్వారా అవసరమైన ద్రవపదార్థాలు ఇవ్వవచ్చును. మైల్డ్ టైప్‌లో అన్నీ నోటి ద్వారానే ఇవ్వవచ్చును. ఈ క్రింది విధంగా నోటి ద్వారా ఇవ్వాలి.

తెలుసుకుందాం..!



డా॥ దొరసానమ్మ
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం

రోగికి దాహం తగ్గేంత వరకు అర లీటరు నీళ్లలో పిడికెడు చక్కెర, మూడు చిటికెల ఉప్పు కలిపి లేదా 'ఓఆర్ఎస్' పొడిని ప్యాకెట్ పై సూచించిన విధంగా నీళ్లలో కలిపి తాగించాలి. కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నీటిని తాగించవచ్చు. వాంతులు, విరేచనాలతో కలుషితమైన దుస్తులను మార్చి శరీరాన్ని నీళ్లతో శుభ్రపరచాలి.

### జాగ్రత్తలు :

**తొలుత మెత్తగా ఉండే ఘనాహారాన్ని మొదలుపెట్టి క్రమంగా రెగ్యులర్ ఫుడ్ తీసుకోవాలి. ఫుడ్ పాయిజనింగ్ జరగకుండా నీళ్లు కాచి తాగడం మంచిది. ఆహారం పై మూతలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి, తినడానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, కాచి చల్లార్చిన నీటిని తాగాలి, వాంతులు, విరేచనాలు అవుతున్న సమయంలో కాఫీ, ఆల్కాహాలిక్ డ్రింక్స్, కూల్‌డ్రింక్స్ వంటివి తీసుకోకూడదు. పాలు కూడా తాగకూడదు. వాంతులు, విరేచనాలు ఆగకుండా అవుతున్నప్పుడు తప్పనిసరిగా డాక్టరును సంప్రదించాలి.**

# తెలుసుకుంటే జీవనశైలి ఎంతో భద్రం



## “నారాయణ” లో “వరల్డ్ డయాబెటిస్ డే” సందర్భంగా



వరల్డ్ డయాబెటిస్ డే ను పురస్కరించుకుని నారాయణ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ బిల్డింగ్ మొదటి అంతస్తులోని ఎండోక్రైనాలజి విభాగం నందు ప్రముఖ మహిళా ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద గారి ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నారాయణ మెడికల్ గ్రూప్ కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



ఈ సదస్సును ఆద్యంతం తాను పరిశీలించానని, మధుమేహ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వ్యాధి వచ్చిన వారు దానిని నియంత్రణలో ఉంచుకొనుటకు పాటించవలసిన ఆహారపు అలవాట్ల గురించి చాలా చక్కగా వివరించారని, దీనిని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా, ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని, పుస్తక రూపంలో ప్రచురించి అందజేయడం ద్వారా మరింత అవగాహన ఏర్పడుతుందని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన డా॥ టి. సునంద గారిని, నర్సింగ్ అధ్యాపకులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

అనంతరం ఆంధ్రరాష్ట్రంలోనే ప్రముఖ మహిళా ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద గారు మాట్లాడుతూ నేడు మధుమేహ వ్యాధి గ్రస్తులలో పురుషులతో పాటు స్త్రీలు కూడా అధికంగా బాధపడుతున్నారని, ఇంటిపనులు, ఉద్యోగం, ఒత్తిడి తదితర అంశాలు దీనికి కారణమౌతున్నాయని, కనుక ముఖ్యంగా స్త్రీలు దీనిపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని, కుటుంబ సభ్యులు మధుమేహ వ్యాధి బారిన పడకుండా ఎటువంటి ఆహారం తయారు చేయాలి, ఏఏ సమయంలో స్నాక్స్ తీసుకోవాలి, ఎటువంటి వ్యాయామం చేయాలి, అనే అంశాలపై స్త్రీలు అవగాహన పెంచుకుంటే ఆ కుటుంబం మధుమేహ వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చునని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జిమెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజు రవీంద్రన్ గారు, ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ గారు, ఏ.జి.యం. భాస్కర్‌రెడ్డి గారు, నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందిర గారు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ఎ.లత గారు, ఇతర వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే దీనికి పరిష్కారం


నెల్లూరు ప్రాంతానికి చెందిన సురేష్(45) అనే వ్యక్తికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వారి కుటుంబ సభ్యులు అతనిని స్ట్రోక్ వచ్చిన రెండు గంటలలోపే నారాయణ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకుని వచ్చారు. అతనికి వెంటనే ఎమ్మారై పరీక్ష నిర్వహించగా మెదడులోని ఒక రక్తనాళం బ్లాక్ అయిన కారణంగా కుడి కాలు, కుడి చేయి పనిచేయడం లేదని గుర్తించారు. వెంటనే రేడియాలజి విభాగంలోని ఇంటర్ వెన్షనల్ రేడియాలజిస్ట్ డా॥ యుగంధర్ గారు ఈ విషయాన్ని వారి కుటంబ సభ్యులకు వివరించి, మెదడులోని ఎడమవైపు ఒక రక్తనాళం (middle cerebral artery) బ్లాక్ అయినట్లు గమనించి, Penumbra Aspiration పద్ధతి ద్వారా డా॥ యుగంధర్ గారు ఆ రక్తపు గడ్డను విజయవంతంగా తొలగించారు. అనంతరం డా॥ యుగంధర్ గారు మాట్లాడుతూ చికిత్స అనంతరం పేషంట్ పూర్తిగా కోలుకున్నాడని, చచ్చుబడిపోయిన చేతిని మరియు కాలును సాధారణ స్థితికి తీసుకురాగలిగామని, తదుపరి పేషంట్ ను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి కేవలం రోజుల వ్యవధిలోనే ఆసుపత్రి




డా॥ యుగంధర్
ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

ఇబ్బంది ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని, సరైన సమయంలో (పక్షవాతం వచ్చిన నాలుగు గంటల








తక్షణమే ఆ బ్లాక్‌ను తొలగించాలని తెలుపగా అందుకు వారు అంగీకరించడంతో పేషంట్‌ను నారాయణ హాస్పిటల్ లోని అత్యాధునిక FD-20 క్లారిటీ క్యాథలాబ్ కు తరలించి సెరిబ్రెల్ యాంజియోగ్రమ్ నిర్వహించి, నుంచి డిశ్చార్జిచేసి పంపడం జరిగిందని తెలిపారు. మెదడులో రక్తనాళం బ్లాక్ అవడం వలన బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని, ఒక వేళ పెద్ద రక్తనాళం బ్లాక్ అయితే పక్షవాతం తోపాటు మెదడు వాపు వ్యాధి వచ్చి ప్రాణానికి కూడా లోపు) పేషంట్‌ను హాస్పిటల్‌కు తీసుకుని వస్తే ఎమ్మారై చేసి పెద్ద రక్తనాళంలోని బ్లాక్‌ను మెకానికల్ థ్రోంబెక్టమి అనే ఇంటర్వెన్షన్ రేడియాలజి పద్ధతి ద్వారా బ్లాక్‌ను తొలగించి, పక్షవాతం నుంచి బయట పడవచ్చునని తెలిపారు.

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ ఎం. సుబ్బారెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్
అనస్థీషియా విభాగం



డా॥ ఎం. సాయివరుణ్
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



డా॥ పి. మణిమృధుల
సీనియర్ రెసిడెంట్
చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం




డా॥ వి. నేహ
సీనియర్ రెసిడెంట్
కాన్పులు & గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం

# క్యాన్సర్ పుండ్లకు శాస్త్రీయ చికిత్స

## మొండి పుండు మానింది...






నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన సుబ్బయ్య (70) గత రెండు సంవత్సరములుగా మానకుండా ఇబ్బంది పెడుతున్న కుడి కాలి బొటనవేలి పుండుకు చికిత్స నిమిత్తం నారాయణ హాస్పిటల్ లోని జనరల్ సర్జరీ విభాగంలోని డా॥ మహీధర్ రెడ్డి గారిని సంప్రదించాడు.

డాక్టరు గారు అతనిని పరీక్షించగా బొటనవేలి పుండు నల్లని రంగులో ఉండడం, అతని గజ్జల భాగంలో బిళ్లలు (enlarged lymphnodes) ఉన్నట్లుగా గుర్తించారు. ఆ నల్లని పుండు నుండి ముక్కను తీసి పరీక్షకు పంపగా ఆ పుండు క్యాన్సర్ (Malignant Melanoma) అని నిర్ధారణ జరిగింది. అలాగే గజ్జల్లో ఉండే వాపు (బిళ్ల) (enlarged lymphnodes) నుండి సూది పరీక్షలకు పంపగా అక్కడ కూడా క్యాన్సర్ కణాలు (Malignant Mellanoma) పాకిందని నిర్ధారణ అయినది. అతనికి అవసరమైన ఇతర పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్ మరోచోటకు ఇంకా పాకలేదని గుర్తించి, వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ణయించి, ఆ విషయం వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అందుకు వారు అంగీకరించడంతో జనరల్ సర్జరీ విభాగాధిపతి డా॥ మహీధర్ రెడ్డి మరియు వారి బృందం ఆ పేషంట్‌కు కుడి కాలి బొటనవేలు (Great Toe amputation) మరియు గజ్జల్లో బిళ్లలను (Inguinal node block dissection) పూర్తిగా తొలగించారు. పేషంట్‌కు క్యాన్సర్ నుండి విముక్తి కల్పించారు.

ఈ సందర్భంగా డా॥ మహీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా మానని పుండ్లతో బాధపడే వారు మరియు నల్లని మచ్చలు లేదా నల్లగా మారుతున్న మచ్చలను శరీరంపై గమనించిన ఎడల వెంటనే దానికి కారణం తెలుసుకునేందుకు పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇందు కోసం నారాయణ హాస్పిటల్ లో అవి క్యాన్సర్ కణాలా లేదా సాధారణ కణాలా అని నిర్ధారించుకునేందుకు ప్రత్యేకమైన పరీక్షలు ఉన్నాయని, ఒక వేళ వాటికి ఆపరేషన్ అవసరమైతే చేసేందుకు నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.



డా॥ మహీదర్ రెడ్డి
ప్రొఫెసర్ & హెచ్.ఒ.డి.
జనరల్ సర్జరీ విభాగం

ఆపరేషన్ అనంతరం పేషంట్ మాట్లాడుతూ తనను దీర్ఘకాలంగా వేధిస్తున్న కాలి పుండును పూర్తిగా తొలగించి, క్యాన్సర్ నుండి విముక్తి కలిగించి నందుకు డా॥ మహీధర్ రెడ్డి గారికి మరియు నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు.

## మా విన్నపము

అనేక ఆరోగ్య లోపాలతో వచ్చే
లక్షల మంది ప్రజలకు మెరుగైన
వైద్యసేవలందిస్తూ...
వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా
తీర్చిదిద్ది / దిద్దుతూ...
అనేక పథకాలతో ఎంతో మందికి
ఊరట కలుగచేస్తున్న

నారాయణ హాస్పిటల్
మీ విలువైన సూచనలు
అందుకోవాలని కోరుకుంటుంది.

గతంలో వైద్య సేవలందుకున్న
వారు / ప్రస్తుతం సేవలు
పొందుతున్నవారు మీ సలహాలు
ఈ క్రింది వాట్సాప్, ఈ మెయిల్‌కు
క్లుప్తంగా పంపగలరు

9640100555

feedback@narayanamedicalcollege.com

మీ సందేశం మా మరింత
మెరుగైన సేవలకు సంకేతం...

డా॥ ఎస్. సతీష్ కుమార్
ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్
నారాయణం హాస్పిటల్


## శస్త్ర విజయం

# అద్భుతం గాటులేని శస్త్రచికిత్స తప్పిన ఇబ్బంది




**డా॥ రమేష్ బాబు**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**చెవి,ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం**

నెల్లూరుకు చెందిన పరమేశ్వరి (45) అనే మహిళ గత ఆరు నెలలుగా ముక్కు నుండి నీరు కారడం అనే సమస్యతో బాధపడుతూ నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించించారు. పరమేశ్వరికి ఈ సమస్య అనుకోకుండా మొదలైందని, కేవలం ముక్కు కుడివైపు రంధ్రం నుండి మాత్రమే నీరు కారుతుందని, ఎంత ప్రయత్నించినా నీరు కారటాన్ని నియంత్రించలేక పోతున్నానని, ఏ సందర్భంలోనైనా నీరు వచ్చేస్తుందని, ఈ సమస్య పరిష్కారం కోసం చాలా హస్పిటల్స్‌లో చూపించుకుని, ఎన్ని మందులు వాడినా ప్రయోజనం



కనిపించలేదని తెలిపింది.

డా॥ రమేష్ బాబు గారు పరమేశ్వరికి అవసరమైన వైద్య పరీక్షలు, Nasal Endoscopy, C.S.F Analysis, CT-PNS Scan, MRI Scan నిర్వహించి, అరుదైన (Right Sphenoid C.S.F Rhinorrhoea) ముక్కు నుండి మెదడులోని నీరు Sphenoid Sinus అనే గది లోని Sellaturcica లోపం వలన వస్తుందని నిర్ధారించారు. దీనికి చికిత్స



నిమిత్తం ఎటువంటి కుట్టు, కోత లేకుండా ముక్కు మార్గం ద్వారా Trance Nasal Endoscopic Sphenoidotomy మరియు C.S.F Leak Repair with Hadad's Flap అనే అధునాతన చికిత్స నిర్వహించి, విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా డా॥ రమేష్ బాబు గారు మాట్లాడుతూ ముక్కు ఒకవైపు రంధ్రం నుండి మాత్రమే నీరు కారడం, అసందర్భంగా, మన ఆధీనంలో లేకుండా కారడం జరిగితే ఖచ్చితంగా తగిన పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇటువంటి సమస్యను అశ్రద్ధ చేస్తే మెదడువాపు, Meningitis అనే వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పరమేశ్వరికి జరిగిన చికిత్స విజయవంతం కావడంలో సహకరించిన న్యూరోసర్జన్ డా॥ సాయి కిరణ్ గారికి, మత్తు వైద్య బృందానికి, ఆపరేషన్‌ను పేషంట్‌కు ఆర్థిక భారం లేకుండా తక్కువ ఖర్చుతో నిర్వహించేందుకు సహకరించిన హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ కుమార్ గారికి, అత్యాధునిక పరికరాలు, వసతులు కల్పించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యా నికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాలు ఒకే చోట ఉండడం వలన ఇటువంటి అరుదైన సమస్యలకు కూడా నారాయణ హాస్పిటల్‌లో చక్కటి పరిష్కారం దొరుకుతుందని, ఇది ఈ ప్రాంత వాసుల అదృష్టమని తెలిపారు.

చికిత్స అనంతరం కోలుకున్న పరమేశ్వరి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తాను ఈ సమస్య వలన నరకం అనుభవించానని, చికిత్స కోరకు చాలా హాస్పిటల్స్ చుట్టూ తిరిగినా పరిష్కారం దొరకలేదని, బంధువుల సలహా మేరకు నారాయణ హాస్పిటల్‌కు రావడం జరిగిందని, ఇక్కడ డాక్టర్లు, నర్సులు, చాలా బాగా చూశారని, ఈ సందర్భంగా డా॥ రమేష్ బాబు గారికి, అతి తక్కువ ఖర్చుతో తనకు చికిత్స చేసేందుకు సహకరించిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి తాను జీవితాంతం ఋణపడి ఉంటానని తెలిపారు.

## ప్రశ్న - సమాధానం

# మెడనొప్పి సమస్యలు నివారణ



**డా॥ జి. విద్యాసాగర్**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**న్యూరోసర్జరీ విభాగం**

**ప్ర : మెడ నొప్పి ఎందుకు వస్తుంది ?**

జ : మెడ దగ్గర ఉండే వెన్నెముకలో ఏడు వెన్నుపూసలు ఉంటాయి. వాటిలో మొదటి వెన్నుపూసను అట్లాస్ అని, రెండవ దానిని ఆక్సిస్ అని అంటారు. ఆ తర్వాత పూసలను వరుసగా సర్వెకల్ 3,4,5,6,7 అంటారు. ఇవన్నీ ఒకదానికొకటి జాయింట్స్‌గా అమర్చి ఉంటాయి. మెడ వెనుక భాగంలో తల నుండి మొదలయ్యే మొదటి ఏడు వెన్నుపూసల మధ్య సులువుగా కదిలేందుకు కార్టిలేజ్ (మృధులాస్థి) అనే మెత్తని ఎముక ఉంటుంది. వెన్నుపూస సులువుగా కదలడానికి కార్టిలేజ్



తొడ్పడుతుంది. ఈ ఎముక ఒక్కోసారి పెరిగి ఆస్టియోఫైట్స్ ఏర్పడతాయి. ఇలా కార్టిలేజ్ లో వచ్చే మార్పు వల్ల తీవ్ర మెడనొప్పి వస్తుంది.

**ప్ర : ఈ మెడ నొప్పి రావడానికి కారణాలు ఏమిటి ?**

జ : ఈ సమస్య ముఖ్యంగా వెన్నుపూసల మధ్య ఉన్న కార్టిలేజ్ క్షీణించి, ఆస్టియోఫైట్స్ ఏర్పడటం వల్ల వస్తుంది. స్పాంజి లేదా దూది ఎక్కువగా ఉపయోగించిన కూర్చీల్లో అసంబద్ధ భంగిమలలో కూర్చోవడం, కంప్యూటర్ల ముందు ఎక్కువ సేపు కదలకుండా కూర్చుని విధులను నిర్వర్తించడం, ఒకే చోట గంటల తరబడి కదలకుండా పనిచేయడం, నిత్యం తీసుకునే ఆహారంలో కాల్షియం, విటమిన్స్ లోపించడం తదితర కారణాల వలన.

**ప్ర : మెడ నొప్పి తీవ్రతను తెలుసుకునేందుకు ఎటువంటి పరీక్షలు అవసరమవుతాయి ?**

జ : **ఎక్స్‌రే-స్కానింగ్ :** మెడనొప్పి వచ్చే వారికి ఎక్స్‌రే తీస్తే సమస్య తీవ్రత ఎంత ఉందో తెలుస్తుంది. ఎక్స్‌రేను బట్టి మెడపూసలలో ఏమైనా తేడాలు ఉన్నాయా అనేది తెలుసుకుని దానిని బట్టి చికిత్స ఇవ్వడం జరుగుతుంది. దానిని బట్టి పుట్టుకతోనే వెన్నుపూసలో సమస్యలు ఉన్నాయా, మధ్యలో ఏమైనా వచ్చి చేరాయా అనేది తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇంకా సూక్ష్మమైన సమస్యలు ఉన్న వారికి ఎం.ఆర్.ఐ స్కాన్ ద్వారా పరీక్షలు నిర్వహించి దీని ద్వారా ఏ నరం మీద ఒత్తిడి ఉందో తెలుసుకుని, ఆ ఒత్తిడి దేని వలన వచ్చింది ? ఏదైనా ఎముక ఫ్రాక్చర్ అయిందా ? నరాల్లో వాపు ఏమైనా ఉందా ? గడ్డలు ఉన్నాయా ? ఇవన్నీ ఎం.ఆర్.ఐ పరీక్ష ద్వారా తెలుసుకొనవచ్చు. డిస్క్ ప్రొలాప్స్ (డిస్క్ తాను ఉండే స్థానం నుంచి తొలగడం) ఉంటే ఎంతమేరకు సమస్య ఉందో గమనించి దానికి చికిత్స చేస్తారు.

**మెడ గూర్చి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు :** ముఖాన్ని నిటారుగా నిలబెట్టేది మెడ. మహిళల్లో ఎక్కువగా కనిపించే ఆరోగ్య సమస్యల్లో మెడనొప్పి కూడా ఒకటి. నిరంతరం చేసే పనులు, కొన్ని సాంప్రదాయ పద్దతులు ఇందుకు ఎక్కువ కారణం అవుతున్నాయి అవేంటో తెలుసుకోండి.... తలెగరేస్తూ అలా నడవకు పొగరనుకుంటారు. తల వంచుకుని కూర్చోవాలి తెలిసిందా.... ఆడపిల్లలకు తమ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఎదురయ్యే మాటలే ఇవి. కానీ ఇవి ఆరోగ్యకరమైన అలవాట్లు కావని చెప్తోంది ఆధునిక వైద్య శాస్త్రం. ఎందుకంటే తలవంచుకు కూర్చోవడం, నడవడం, పెద్దమనిషి తరహా అనుకుంటారు కొందరు. అణకువగా ఉన్నట్లు భావిస్తారు. నిరంతరం ఇదే ప్రక్రియ కొనసాగిస్తే మెడలోని వెన్నుపూసలు, వెన్నుపాము, నరాలపై ఒత్తిడి ఎక్కువ అవుతుంది. అందువలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుత్తాయి. తల భారాన్ని మోసేది మన మెడ. అంతే కాక శరీరంలోని రెండు ముఖ్య భాగాలైన మొండెం, తలను కలుపుతుంది. మెదడు ఇంకా ఇతర అవయవాల మధ్య సమాచార మార్పిడి చేసే నరాలు మెడ ద్వారా వెళతాయి అందువలన మెడ కూడా శరీరంలోని ఒక ముఖ్యమైన భాగమే. సాధారణంగా మెడ పరిశుభ్రత, ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోరు. తల బరువును మోసే మెడను శుభ్రంగా ఉంచుకోవాలి. మరీ కష్టపెట్టకూడదు. అప్పుడు మెడ ఆరోగ్యంగా ఉంటుంది. కూర్చున్నా, నడుస్తున్నా లేక ఏ స్థితిలో ఉన్నా మెడను నిటారుగా ఉంచాలి. టీవి, సినిమా చూసేటప్పుడు ముందుకు వంగవద్దు. కొందరికి విపరీతమైన మెడనొప్పి ఉంటుంది. అది భుజంలోకి, చేతులలోకి కూడా వ్యాపిస్తుంది. దీనినే సర్వికల్ స్పాండిలైటిస్ అంటారు. ఫిజియోథెరపి, కాలర్లను ఉపయోగించడంతో పాటు పూర్తి బెడ్ రెస్ట్ కూడా ఈ నొప్పి తగ్గడానికి అవసరం. అంతేగానీ ఇరుకు మంత్రం, బెణుకు మంత్రం, మెడ విరుచుకోవడం వంటి వాటి వలన నొప్పి పెరిగి పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుంది. మెడకు కూడా వ్యాయామం అవసరం అన్ని వైపులకు మెడ తిప్పాలి, అందువలన మెడకు సరిగా రక్త ప్రసరణ జరుగుతుంది. ఎక్కువ బరువులు మోయడం, ఎక్కువసేపు వాహనాలు నడపడం, ఎక్కువసేపు నిలబడడం మానాలి, నిద్రపోయే సమయంలో చాలా మంది తలగడపై తల మాత్రమే ఉంచుతారు. తలతోపాటు మెడ కూడా ఉంచాలి. నరాల మీద ఒత్తిడి తగ్గుతుంది.

## జనవరి నెలలో నిర్వహించు ఉచిత వైద్య శిబిరాల వివరాలు
## అవుట్ రిచ్ క్లినిక్స్

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు/ స్థలము |
|---|---|---|---|
| 05/01/2020 | ఆత్మకూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170047 | నెఫ్రాలజి | డా॥ కె.ప్రవీణ్‌కుమార్ M.D. D.M (Nephrology) వెంకటేశ్వర ప్రజావైద్యశాల,సోమశిలరోడ్డు,ఆత్మకూరు. |
| 19/01/2020 | ప్రొద్దుటూరు, YSR కడపజిల్లా ఫోన్:7331170047 | న్యూరాలజి | డా॥ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ M.D. D.M (Neurology) రెయిన్‌బో డయాగ్నస్టిక్ సెంటర్, సూపర్‌మార్కెట్‌రోడ్డు |

## మల్టీ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం |
|---|---|---|
| 09/01/2020 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-1 ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 09/01/2020 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-2 ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 23/01/2020 | కాట్రపల్లి, చిత్తూరు జిల్లా ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 24/01/2020 | మొగుళ్లూరు,ప్రకాశం జిల్లా ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 28/01/2020 | పులిగలపాడు, రాపూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్ ఆప్తమాలజి, కార్డియాలజి |
| 29/01/2020 | పులిగలపాడు,రాపూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170048 | ఈ.ఎన్.టి, చర్మవ్యాధుల,డైటీషియన్ జనరల్ మెడిసిన్/ఆర్థోపెడిక్స్ |
| 30/01/2020 | పులిగలపాడు,రాపూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్/జనరల్‌సర్జరీ ఆర్థోపెడిక్స్/పిడియాట్రిక్స్ |

### పాఠకులకు... వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

~~నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో~~ ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార ప్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార ప్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్స్‌యాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

సి.హెచ్. భాస్కర్ రెడ్డి
అసోసియేట్ ఎడిటర్,
వైద్య నారాయణం
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com

## NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం



## నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111

ఆధునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

పడకలు : 1,580 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

### హాస్పిటల్‌లోని విభాగాలు

**సూపర్ స్పెషాలిటీలు**

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

**స్పెషాలిటీలు**

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)